## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:101 | శుక్రవారం నవంబర్ 07 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దేశ రక్షణలో సరికొత్త అధ్యాయం..

### ఐఎన్ఎస్ ఇక్షక్ జలప్రవేశం



కొచ్చి: దేశ రక్షణలో సరికొత్త అధ్యాయం మొదలైంది. కొచ్చిలోని సదరన్ నేవల్ కమాండ్‌లో ఐఎన్ఎస్ ఇక్షక్ జల ప్రవేశం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఐఎన్ఎస్ ఇక్షక్ ద్వారా సముద్ర సర్వే వ్యవస్థలో కీలక ముందడుగు పడింది. ఈ నౌకను గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ.. 80 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించింది. ఇక్షక్ జల ప్రవేశ కార్యక్రమానికి నౌకాదళ అధిపతి దినేశ్ కె త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై బ్యాంక్ యూనియన్ల ఫైర్



మిగతాది 2లో

## యువతకు మీరు రోల్ మోడల్..

### మహిళల జట్టుతో రాష్ట్రపతి ముర్ము



ఢిల్లీ: తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన భారత మహిళా క్రికెటర్లు గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. నేడు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన టీమ్ఇండియా సభ్యులు ప్రథమ పౌరురాలితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రపంచకప్‌తో సరికొత్త చరిత్ర సృష్టించిన అమ్మాయిలను ద్రౌపదీ ముర్ము అభినందించారు. యువ తరానికి ముఖ్యంగా బాలికలకు రోల్ మోడల్ నిలిచారని ప్రశంసించారు. పేజి 2లో ▶



## సర్.. మీ స్కిన్‌కేర్ రహస్యం ఏమిటి ?

### ప్రధానిని అడిగిన హర్లీన్ డియోల్

తొలిసారి వన్డే ప్రపంచ కప్‌ను నెగ్గిన భారత మహిళా జట్టుతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించిన ఆయన వారిని ప్రశంసించారు. ఫైనల్ బంతిని హర్మన్ జేబులో వేసుకోవడం గురించి ఆయన చర్చించారు. అదృష్టవశాత్తూ బంతి తన దగ్గరకు వచ్చిందని, దాన్ని తన దగ్గరే పెట్టుకున్నానని హర్మన్ చెప్పింది. హర్లీన్ డియోల్ 2021లో ఇంగ్లాండ్‌పై అందుకున్న అద్భుత క్యాచ్‌ను కూడా ప్రధాని గుర్తు చేశారు. ఆ సంభాషణ వీడియోను ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని హర్లీన్ డియోల్ ఓ ప్రశ్న అడిగింది. దానికి ఆయనతో సహా మిగతా ప్లేయర్లు అంతా నవ్వేశారు.
ప్రధాని మోదీతో ఒక్కొక్క ప్లేయర్ వరుసగా మాట్లాడుతూ వచ్చారు. హర్లీన్ డియోల్ వంతు వచ్చేసరికి.. ఆమె ఎలాంటి ప్రశ్న అడుగుతుంది? ఏం మాట్లాడుతుందని అంతా ఎదురుచూశారు. మైక్ అందుకున్న డియోల్ 'సర్, మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ ఉంటుంది. పేజి 2లో ▶

## సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. పేజి 2లో ▶

- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష



## కార్యకర్తలకు అండగా టీడీపీ



- సుబ్బానాయుడు కుటుంబాన్ని ఆదుకుంటాం
- మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు లోకేష్ నివాళులు
- దగదర్తిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి
- పార్టీకి, ప్రజలకు సుబ్బానాయుడు అందించిన సేవలను స్మరించుకున్న లోకేష్
- క్రమశిక్షణ, పట్టుదలకు సుబ్బానాయుడు మారుపేరు అని కొనియాడిన లోకేష్
- సుబ్బానాయుడు కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ
- కార్యకర్తల సంక్షేమానికి రూ.135 కోట్లు ఖర్చు చేశాం: లోకేష్
- కావలి నియోజకవర్గంలో లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం
- పల్లా శ్రీనివాసరావు, ఫరూఖ్, అజీజ్, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్సీ బీద ఇతర ముఖ్య నేతలు హాజరు

మిగతాది 2లో




## చిన్న నిర్లక్ష్యం కూడా వద్దు..

### పార్టీ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పేజి 2లో ▶

## కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశానికి అనుమతి రద్దు



హైదరాబాద్: బోరబండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం నిర్వహించబోయే సమావేశానికి పోలీసులు అనుమతి రద్దు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై భాజపా శ్రేణులు మండిపడుతున్నాయి. తొలుత అనుమతిచ్చి రద్దు చేయడం ఏంటని భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం బోరబండలో సమావేశం నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

### మహిళా డీఎస్పీలు మరో తరానికి ఆదర్శం కావాలి: డీజీపీ శివధర్‌రెడ్డి



మిగతాది 2లో

### జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మిగతాది 2లో

## “సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలి : జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్.



**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం( నవంబర్ 6)**
పదోన్నతి బదిలీపై జగిత్యాల జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లు %-% జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది.పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్ ,అదిలాబాద్ జిల్లాల నుండి జగిత్యాల జిల్లా కు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## చెల్లెలి పెళ్లి విషయంలో గొడవ.. తండ్రి గొంతు కోసి చంపిన తనయుడు

రాజానగరం: చెల్లెలి పెళ్లి విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వ్యక్తి కన్న తండ్రిని గొంతు కోసి హత్య చేసిన ఘటన తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రేడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఒడిశాల అప్పారావు(49) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం కాగా.. చిన్న కుమార్తెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల పెళ్లి సంబంధం రాగా.. రూ.2 లక్షలు కట్నంగా ఇవ్వాలని కోరారు. అంత మొత్తం ఇచ్చుకోలేనని తండ్రి అప్పారావు వెనుకడుగు వేశాడు.

## కార్యకర్తలకు అండగా టీడీపీ



మొదటి పేజీ తరువాయి

**దగదర్తి, నవంబర్ 06 (సదా మీకోసం):**
నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ, దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నా, కేవలం తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. ఆ పసుపు జెండా చూస్తేనే కార్యకర్తలకు ఒక ఎమోషన్ అన్నారు. మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది టీడీపీ అని స్పష్టం చేశారు. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నామని తెలిపారు.

క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు అని లోకేష్ కొనియాడారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చానని, సుబ్బానాయుడు తనకు దగ్గరగా ఉండేవారని, ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కేబినెట్ మీటింగ్ లో ఉన్నప్పుడు బ్రెయిన్ స్ట్రోక్ సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించానని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పానని తెలిపారు. సుబ్బానాయుడు అన్నను కోల్పోవడం చాలా బాధాకరం, భానుని కూడా కోల్పోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పార్టీకి, ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు ఆనాటి పాలకులపై పెద్దఎత్తున పోరాటం చేశారన్నారు. టీడీపీ కార్యకర్త కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నప్పుడు సుబ్బానాయుడు నాయకత్వంలో ఆ కుటుంబానికి అండగా నిలిచామని, భూమి పత్రాలను సొంత నిధులతో విడిపించారని తెలిపారు. చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా జయప్రదం చేసేందుకు ఒక ఇంఛార్జ్ గా చాలా కష్టపడ్డారన్నారు. యువగళం పాదయాత్రలో నియోజకవర్గానికి వచ్చినప్పుడు తనతో ఐదు రోజులు, మూడు పూటలా నాతోనే ఉండి, నియోజకవర్గ, జిల్లా సమస్యలపై చర్చించారని తెలిపారు.

సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు, కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ బాధ్యతను జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని చెప్పారు. కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని, అన్నీ గమనిస్తున్నామని, దీనివెనుక ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్రయాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బల్లి కల్యాణ చక్రవర్తి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ పెళ్లకూరు

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

మొదటి పేజీ తరువాయి

ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పికాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ్గ÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# చిన్న నిర్లక్ష్యం కూడా వద్దు..

### పార్టీ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ‘మీట్ ది ప్రెస్’ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు.

## మహిళా డీఎస్పీలు మరో తరానికి ఆదర్శం కావాలి: డీజీపీ శివధర్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవాలని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రూప్ -1 ద్వారా ఎంపికైన డీఎస్పీలకు హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ హాజరయ్యారు. మొత్తం 112 మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద బ్యాచ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ కూడా పాల్గొన్నారు.

# నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై బ్యాంక్ యూనియన్ల ఫైర్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను బ్యాంకు యూనియన్లు తీవ్రంగా ఖండించాయి. దేశానికి ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంతోసేవ చేస్తున్నాయని, అలాంటి బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న ఉద్దేశాలు మానుకోవాలని హితవుపలికాయి. మూలధన సాయం అందించి బ్యాంకులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 9 ట్రేడ్ యూనియన్లతో కూడిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద 90 శాతం ఖాతాలు ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే తెరుచుకున్నాయని యూఎఫ్‌బీయూ గుర్తు చేసింది. ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలు ఈ బ్యాంకుల ద్వారానే అందుతున్నాయని తెలిపింది. గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత ప్రభుత్వరంగ బ్యాంకులతోనే సాధ్యమైందని పేర్కొంది. దేశ బ్యాంకింగ్ వ్యవస్థ ఇంతటి పటిష్ఠంగా ఉండడానికి పీఎస్‌బీలే కారణమంది. అలాంటి పీఎస్‌బీలను ప్రైవేటీకరిస్తే జాతి ప్రయోజనాలకు విఘాతం కలుతుందని పేర్కొంది. ఉద్యోగ భద్రతతో పాటు, ప్రజల సొమ్ముకూ భద్రత ఉండబోదని తెలిపింది. ప్రైవేటీకరణ వల్ల కార్పొరేట్లకే తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండబోదనని తెలిపింది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం నుంచి హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. మూలధనం, టెక్నాలజీ ఆధునికీకరణ, పారదర్శక పాలన ద్వారా బ్యాంకులను బలోపేతం చేయాలని కోరింది.

స్పీడ్ లిమిట్.. బడ్జెట్ ఫ్రెండ్లీ రెస్టరంట్స్.. గూగుల్ మ్యాప్స్‌లో కొత్త ఫీచర్లు!
డిపాజిటర్లు, ఉద్యోగులు, సాధారణ పౌరులపై ప్రభావం చూపే ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవడానికైనా ముందు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంతో పాటు పార్లమెంట్ వేదికగానూ చర్చ జరగాలని యూఎఫ్‌బీయూ సూచించింది. జాతీయీకరణకంటే ముందు బ్యాంకులు పారిశ్రామిక వేత్తలు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు మాత్రమే సేవలందించిన విషయాన్ని యూఎఫ్‌బీయూ గుర్తుచేసింది. ప్రైవేటీకరణ తర్వాతే రైతులు, చిన్న వ్యాపారులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు, గ్రామీణ ప్రాంత రైతులకు రుణాలు లభిస్తున్నాయంది. ప్రభుత్వరంగ బ్యాంకులు లక్షలాది గ్రామాలకు విస్తరించగా.. ప్రైవేటు బ్యాంకులు గ్రామీణ స్థాయిలో నామమాత్రంగానే సేవలందిస్తున్నాయని గుర్తుచేసింది. ఆర్థికమాంద్యం, కొవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వరంగ బ్యాంకులు దేశానికి వెన్నుదన్నుగా నిలిచాయని పేర్కొంది.

**నిర్మలా సీతారామన్ ఏమన్నారు?**
ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం వల్ల ఆర్థిక సంఘటితానికి, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందన్న ఆందోళనలు సరికాదని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయీకరణ వల్ల అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. “బ్యాంకుల జాతీయీకరణ వల్ల ప్రాధాన్యతా రంగాలకు, ప్రభుత్వ పథకాలకు సహాయం చేయగలిగాం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రొఫెషనల్‌గా ఉండలేకపోయాయి. జాతీయీకరణ జరిగిన 50 ఏళ్ల తర్వాత కూడా అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. ప్రైవేటీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరి దగ్గరకూ తీసుకెళ్లలేమన్నది తప్పు” అని బ్యాంక్ యూనివర్సిటీ ఆఫ్ దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

# యువతకు మీరు రోల్ మోడల్..

మొదటి పేజీ తరువాయి

“మన అమ్మాయిల జట్టు భారత మహిళా క్రికెట్‌ను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వసిస్తున్నా. క్రికెట్ ప్రయాణంలో మీరు ఎన్నో కఠిన సవాళ్లను ఎదుర్కొని ఉంటారు. అవన్నీ దాటుకుని ఇప్పుడు ఈ స్థాయికి రావడం ఆనందంగా ఉంది. మీరు సాధించిన ఈ విజయాన్ని కోట్లాది మంది భారతీయులు వేడుకగా చేసుకున్నారు. ఈ జట్టు భారత వైవిధ్యతలను ప్రతిబింబిస్తోంది. విభిన్న ప్రాంతాలు.. భిన్న పరిస్థితులు.. విభిన్న సామాజిక నేపథ్యాలు ఉన్న వారంతా ఒక జట్టుగా సమష్టి విజయం సాధించారు. రాబోయే తరాలకు మీరంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారు” అని రాష్ట్రపతి ప్రశంసించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులంతా సంతకాలు చేసిన జెర్సీని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రాష్ట్రపతికి బహూకరించింది.

భారత మహిళల జట్టు సభ్యులు, ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారిని ప్రధాని అభినందించారు. టోర్నీలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన తర్వాత భారత జట్టు పుంజుకున్న తీరును ఆయన మెచ్చుకున్నారు. ఫిట్ ఇండియా సందేశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రధాని క్రికెటర్లను కోరారు. ఊబకాయ సమస్య పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలకు వెళ్లి క్రీడలను ఎంచుకునేలా యువతకు ప్రోత్సాహాన్నివ్వాలని మోదీ సూచించారు.

## సర్.. మీ స్కిన్‌కేర్ రహస్యం ఏమిటి ?

మొదటి పేజీ తరువాయి



మీ స్కిన్‌కేర్ వెనక రహస్యమేంటో మాకు చెప్పగలరా?’ అని నవ్వుతూ అడిగింది. ఊహించనివిధంగా ఎదురైన ప్రశ్నకు అంతా ఒక్కసారిగా నవ్వేశారు. ప్రధాని మోదీ కూడా చిరునవ్వుతో స్పందించి ‘నేను వాటి గురించి ఆలోచించను’ అంటూ సమాధానం ఇచ్చారు. వెంటనే జట్టు సభ్యుల్లో ఒకరు ‘సర్, ఇది దేశంలోని కోట్లాది మంది ప్రేమ వల్లే’ అనగానే అంతా మరోసారి నవ్వేశారు. ప్రధాన కోచ్ అమోల్ మజుందార్ సరదాగా స్పందిస్తూ ‘చూశారా సర్, ఇలాంటివారిని నేను డీల్ చేయాల్సి వచ్చింది. అందుకే, నా జుట్టు త్వరగా తెల్లబడిపోయింది’ అనేశారు. ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును భారత మహిళా జట్టు కలవనుంది.

**దీప్తి ‘లార్డ్ హనుమాన్’ టాటూ గురించి..**
భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ వేయించుకున్న హనుమాన్ టాటూ గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా అడిగారు. ‘హనుమంతుడి టాటూ ఉంది. అది ఎలా సాయపడింది?’ అని అడగ్గా.. “నాకు హనుమంతుడంటే చాలా ఇష్టం. నేను ఎక్కువగా నమ్ముతా. నా ఆటతీరు మెరుగుకావడానికి వ్యక్తిగతంగా నాకు సాయపడింది ఈ టాటూ. మీరు ఇచ్చే ప్రసంగాలను తరచూ వింటుంటా. చాలా క్లిష్టమైన విషయాలనూ ప్రశాంతంగా హ్యాండిల్ చేస్తారు. ఆ లక్షణం చూసి నేను చాలా నేర్చుకున్నా” అని దీప్తి సమాధానం ఇచ్చింది.

**జెమీమా భావోద్వేగంపై..**
ఆసీస్‌తో మ్యాచ్ సమయంలో జెమీమా రోడ్రిగ్స్ తీవ్ర భావోద్వేగానికి గురైంది. ఈ విషయంపై ప్రధాని ఆమెను అడిగారు. దానికి జెమీమా స్పందిస్తూ “ అది సెమీఫైనల్ మ్యాచ్. గతంలో మేం చాలా సార్లు ఆసీస్‌పై విజయానికి చేరువగా వచ్చి ఓటమిపాలయ్యాం. వరల్డ్ కప్ సెమీస్‌లో నేను బ్యాటింగ్‌కు వెళ్లే సమయానికి నా అజెండా ఒక్కటే. చివరి వరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించాలి. హర్మన్‌తో కలిసి మంచి భాగస్వామ్యం నిర్మించగలిగా. నేను సెంచరీ చేసినా.. ఆ తర్వాత వచ్చిన దీప్తి, రిచా వేగంగా ఆడకపోయి ఉంటే మ్యాచ్‌ను గెలవడం కష్టమయ్యేది. అందుకే, ఆ విజయం జట్టుగా పడిన కష్టానికి ప్రతిఫలం. మేం వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయినా సరే కలిసికట్టుగా పుంజుకున్నాం. ఎన్నిసార్లు విజయం సాధించామనేది కాదు.. కిందపడినప్పుడు పైకి లేవడమనే దానిపై ఎక్కువగా దృష్టిపెట్టాం. ఇతర టీమ్‌ల కంటే ఈ జట్టు మెరుగ్గా చేసి చూపించింది” అని జెమీమా వెల్లడించింది.

**మా అమ్మ సందేశమిది: అరుంధతి**
“ఈ సందర్భంగా నేను మా అమ్మ సందేశాన్ని మీతో పంచుకోవాలని అనుకుంటున్నా. మీతో మాట్లాడే అవకాశం నాకు దొరకదని అనుకున్నా. చాలా అదృష్టంగా భావిస్తున్నా. మిమ్మల్ని ఆమె తన హీరోగా అనుకుంటున్నట్లు చెప్పమంది. ఇప్పటికే నాలుగైదు సార్లు మా అమ్మ అడిగింది. ఎప్పుడు మీరు ప్రధానిని కలుస్తారు?” అని అరుంధతి వెల్లడించింది.

# లెక్చరర్ల పంచాయతీ - విద్యార్థులపై భారం

### కళాశాలలో లెక్చరర్ పెడుతున్న ఇబ్బందికి - పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థులు

### జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేస్తారా లేక - విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తారా

### సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం

**జనసముద్రం న్యూస్ జమ్మికుంట నవంబర్06**

జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయంపై సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు



కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది .ఎంపీసీ లెక్చరైన కవిత విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతుంది .పరీక్ష ఫీజు డేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని వెళ్తే నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి నేను మీ అంతు చూస్తా అని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుంది .ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి ప్రభుత్వం చూస్తూ ఉంటే మరో పక్క ఈ యొక్క లెక్చరర్లు వారి మధ్య విభేదాలతో అవి పిల్లల మీద తీస్తున్నారు .ఈ విషయంపై నేరుగా గురువారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా ప్రశ్నించిన మాపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్తుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ నోటికి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించారు వార్త వివరాలు తీసుకుందామని వచ్చిన మీడియా సోదరుల పైన కూడా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించింది. ఈ విషయంపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే ఆ మేడంకు ఇప్పటికి చాలా సార్లు చెప్పాము కానీ ఆమె మారట్లేదు అనే విషయం వారు తెలియజేశారు. ఈ విషయంపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి సిఐ కి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు .ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విధంగా వ్యవహరించిన కవిత టీచర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరిస్తున్నాము .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ,ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ, కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ

### శరీర దాతల దానం వల్ల వైద్య విద్యార్థులకు ముఖ్యపాత్ర డాక్టర్ శ్రీహరి రావు

**జనసముద్రం న్యూస్ నవంబర్: 06**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ తమ నూతన వైద్య విద్యార్థుల కోసం కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది ఈ కార్యక్రమం ప్రతి వైద్య విద్యార్థి విద్యా ప్రయాణంలో ఒక విశిష్టమైన మైలురాయిగా నిలుస్తుంది అని మానవ దేహం పట్ల గౌరవం బాధ్యత వైద్య నైతికత పట్ల అవగాహనను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుంది అని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు అన్నారు వైద్య విద్యా ప్రక్రియలో మానవ దేహం చేసిన అపారమైన సహకారాన్ని గుర్తుచేస్తూ ఈ



కార్యక్రమం భవిష్యత్ వైద్య నిపుణుల్లో మానవతా విలువలను నాటే ప్రేరణగా నిలిచింది ఈ సందర్భంగా విద్యార్థులు సమిష్టిగా కాడావెరిక్ ప్రమాణం స్వీకరించి శరీరదాతల దేహాలను అత్యున్నత గౌరవం గాంభీర్యం సమగ్రతతో చూడాలని ప్రతిజ్ఞ చేశారు శరీరదాతల నిస్వార్థ సేవలకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు ఉప ప్రిన్సిపల్ మాట్లాడుతూ శరీర దానం యొక్క పరమార్థం మానవతా ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు శరీర దానం మానవత్వానికి చిహ్నమని దాతలు సమాజానికి అందిస్తున్న ఈ నిబద్ధత వైద్య విద్యా అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు కళాశాల వైద్య విద్యా పరిశోధనలకు తమ అమూల్య దేహదానం ద్వారా సహకరించిన దాతల కుటుంబాలకు కళాశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది ప్రజల్లో మానవతా సేవ పట్ల చైతన్యాన్ని పెంపొందించి దేహదానం అనే మహోన్నత కర్మకు ప్రేరేపించడంలో సంస్థ అంకితభావంతో ఉందని ఉప ప్రిన్సిపల్ తెలిపారు అదేవిధంగా మా కళాశాలకు శరీర దానం కార్యక్రమంలో నిరంతర మద్దతు అందించిన ఝాన్సీరాణి కంటి శరీర దానం ట్రస్ట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు వారి అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాలకు శరీర దానాలు పెరిగి వైద్య విద్యార్థులకు అనుభవాధారిత విద్యకు దోహదం అవుతున్నాయని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి అనాటమీ డాక్టర్ ప్రసన్న వైద్య కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# కౌన్సిలింగ్ పేరుతో సింగరేణి కార్మికులను అవమానించడం మానుకోవాలి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:**

సింగరేణి యాజమాన్యం విధుల గైర్హాజరు పేరుతో సర్క్యులర్ కు విరుద్ధంగా కౌన్సిలింగ్ పేరిట కార్మికులను అవమానించడాన్ని హెచ్ఎంఎస్ కార్మికయూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నదని. దీనికి నిరసనగా హెచ్ఎంఎస్ నాయకులు ఎర్రంశెట్టి సాయికుమార్ ఆధ్వర్యంలో ఇందారం గనులలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబర్ వరకు 150 నుండి



200 కు పైగా మస్టర్లు చేసిన కార్మికులను కేవలం అక్టోబర్ నెలలో 16 మాస్టర్లు చేయలేదని నెపంతో ఎంక్వయిరీ పేరిట కౌన్సిలింగ్ నకు కుటుంబ సభ్యుల తో హాజరుకావాలని హాజరు కావాలని వేధించి అవమానించడాన్ని హెచ్ఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల చేతగానితనం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే యాజమాన్యం ఇలాంటి కౌన్సిలింగులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎర్రం శెట్టి సాయికుమార్, హెచ్ ఎం ఎస్ పిట్ కార్యదర్శి

## జైపూర్ మండలంలో మట్టి మాఫియా దిగ్గజాల అక్రమ దందా ,

### ఎక్కువ ట్రిప్పుల కోసం ట్రాక్టర్ డ్రైవర్ల అతివేగం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పరిధిలో మట్టి మాఫియా దిగ్గజాల అక్రమ మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది.అనుమతులు ఉన్నాయంటూ... పర్యావరణ, కాలుష్య నియంత్రణ శాఖల అనుమతులు లేకుండానే, గనుల శాఖను గాలికి వదిలి ...రెవెన్యూ శాఖను అడ్డం పెట్టుకుని ఎక్కడపడితే అక్కడ మట్టిని తవ్వేస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలపై పత్రికల్లో కథనాలు



వెలువడుతూ, ఓవైపు అధికారుల చర్యలు తీసుకున్న సైతం లెక్కచేయకుండా దందాను కొనసాగించడం గమనార్హం!. మట్టిని జెసిబి యంత్రాల సాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని పగలు రాత్రి తేడా లేకుండా తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ల అతివేగానికి ఇతర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు పోయాలని అత్యుత్సాహంతో అత్యంత వేగంగా ట్రాక్టర్లను నడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని మండల వ్యాప్తంగా పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి రవాణా చేసే పలు ట్రాక్టర్లకు కనీసం సరైన పత్రాలు కూడా లేవని ఆరోపణలున్నాయి.ప్రధానంగా వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, ఫిట్నెస్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి వాటిని సరి చూసి, వారి దగ్గర సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని అధికారులను మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అక్రమ మట్టి వ్యాపారంపై జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డిని వివరణ కోరగా వారి దృష్టికి తీసుకువస్తే వస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు చిక్కుకోవద్దు,జైపూర్ ఎస్సై జె. శ్రీధర్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:**

ఆర్థికనష్టం చేసే మోసాలపై ప్రజలు అప్రమత్తంగుండాలని జైపూర్ ఎస్సై జె. శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని ఇందారం ఐకెఓసిపి కాంట్రాక్టు కార్మికులకు ఆన్లైన్ మోసాలు, వడ్డీ వ్యాపారుల మోసాలపై స్థానిక పోలీసులు అవగాహన కల్పించారు.వరాహ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపులో ఎస్సై శ్రీధర్ కార్మికులను కలిసి సమావేశం ఏర్పాటు చేసి



మాట్లాడారు.సైబర్ నేరగాళ్లు రోజుకు రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు.సోషల్ మీడియాలో నకిలీ వీడియోలను పోస్ట్ చేసి డబ్బు ప్రకటనలతో ఆకర్షించి, ఆపై వేరు వేరు చార్జీల పేరుతో బలవంత వసూలుకు పాల్పడుతారని హెచ్చరించారు.ఆన్లైన్లో లోన్ యాప్స్ మోసాలు, ఆన్లైన్ ట్రేడింగ్, ఐపిఓ ద్వారా స్టాక్ మార్కెట్ పెట్టుబడుల మోసాలు,ఆన్లైన్ ఉద్యోగ మోసాలు వంటి వివిధ సైబర్ క్రైమ్స్ ను వివరించి అవగాహన కల్పించారు.సామాన్య ప్రజల అవసరాలు, నిస్సహాయతను అనుకూలంగా మార్చుకుని వడ్డీ వ్యాపారులు చేసే మోసాలను వివరించారు.ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించే వారి సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు.

# ఎల్లారెడ్డిపేటలో ఓ వింత సంఘటన

### తప్పుదోవ పట్టిన అధికారులు అజ్ఞాత వ్యక్తి ఫోన్ కాల్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 6)**

ఎల్లారెడ్డిపేటలోశవం ఖననం చేయడాన్ని అడ్డుకున్న రెవిన్యూ అధికారులు గోదావరి వాణి రాజన్నసిరిసిల్ల నవంబర్ 5:- రాజన్న సిరిసిల్ల జిల్లాఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఓ వింత సంఘటన చోటు చేసుకుంది ఎల్లారెడ్డిపేట.గ్రామానికి చెందిన పెద్దమ్మల రాములు(65)



మృతిచెందగా వారి ఆచారం ప్రకారం చనిపోయిన వారిని ఖననం చేయడానికి కుటుంబ సభ్యులతో పాటుగా కుల సంఘ సభ్యులు సిద్దమయ్యారు. ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో శవాన్ని ఖననం చేయడానికి ప్రయత్నం చేస్తూ గుంత తవ్వారని గుర్తు తెలియని వ్యక్తి ఒకరు మండల రెవిన్యూ అధికారులకు ఫోన్ చేశారు. దీంతో మండల రెవిన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ తో సహా అధికారుల బృందం ఖననం చేసే స్థలం వద్దకు చేరుకొని పూడ్చివేతను అడ్డుకున్నారు. ఇట్టి విషయం మాజీ ఎంపీటీసీ సభ్యులు ఒగ్గు బాలరాజ్ యాదవ్ కు కులసంఘ సభ్యులు తెలియజేయగా వెంటనే మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ తో ఫోన్లో మాట్లాడి ఖననం చేయడానికి గుంత తీసిన భూమి పట్టా భూమి అని ప్రభుత్వ భూమి కాదని వివరించారు.రెవిన్యూ రికార్డులు పరిశీలించి సర్వే నంబర్ ఆధారంగా అట్టి భూమి పట్టా భూమి అని తెలడంతో మృతదేహం ఖననం చేసే స్థలం నుండి అధికారుల ను వెనుదిరిగి రావాలని మండల ఆర్ ఐ శ్రావణ్ కుమార్ ఆదేశించడంతో రెవిన్యూ అధికారుల బృందం అక్కడి నుండి వెనుదిరిగి పోవడంతో మృతదేహం ను కుటుంబ సభ్యులు ఖననం చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా టిప్పర్లలో డస్ట్ తరలిస్తుండగా టిప్పర్లను సీజ్ చేసిన అదనపు ఎస్పి శేషాద్రినీ రెడ్డి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 6 )**

వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తు ఇతర వాహనాలకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగిందని ఎం.వి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు.



భారీ వాహనాల్లో డస్ట్ గ్రావెల్ కంకర తరలించే సందర్భాల్లో ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పార్టీ నాయకుడిని పరామర్శించిన చల్మెడ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రథినిది నవంబర్ 6**

వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హింగే కుమార్ తండ్రి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి స్వగ్రామమైన ఆరెపల్లి గ్రామంలో ఈరోజు ద్వాదశ దినకర్మ నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై హింగే కుమార్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి





ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ సీనియర్ నాయకులు నీలం శేఖర్ నరాల దేవేందర్ భాస్కర్ రావు రాకేష్ నరేష్ పటేల్ కట్ట తిరుపతి ఆరేపల్లి గ్రామస్తులు ఇటిక్యాల సత్తయ్య సిలువేణి గోపాల్ దశరతం శేఖర్ ప్రభాకర్ లింగయ్య బాపురావు నాయకులు తదితరులు ఉన్నారు.

## గొర్ల కాపరికి ఆర్థిక సహాయ చెక్కును అందజేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 6)**

కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన తిక్కల జగన్ కు సంబంచిన గొర్రె గతంలో విద్యుత్ షాక్ ప్రమాదం వలన మరణించడం జరిగింది సెస్ సంస్థ నుంచి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి నష్టపరిహారంగా తిక్కల జగన్ కు 7000/- రూపాయల చెక్కును అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చెప్పాల శంకర్ నోముల లింగారెడ్డి సెస్ ఏఈ దివ్య గారు అనీల్ గారు పాల్గొనడం జరిగింది.



# అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమిధాం .సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 06**

మహాబూబాబాద్ జిల్లా లోభూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిథామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హలవత్ లింగన్న అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ లు పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవంలో భాగంగా ఈరోజు మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామంలోని అమర వీరులు కామ్రేడ్ దేశెట్టి రామచంద్రయ్య కామ్రేడ్ భుబ్బక్క ల స్మారక స్తూపం వద్ద జెండా ఎగరడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమం ఉద్దేశించి కామ్రేడ్ లింగన్న కామ్రేడ్ దేవేందర్ లు మాట్లాడుతూ దోపిడి రహిత సమ



సమాజ స్థాపన కోసం బూర్జవ వ్యవస్థను కూల్చడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంగా పోరాటం కొనసాగించగా రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ పేరుతో వందలాది మంది విప్లవ కారులను హతమార్చింది. నేటికి దేశంలోని పాలక వర్గాలు ఆపరేషన్ కగారి పేరుతో ఆదివాసి పక్షాన పోరాడుతున్న విప్లవకారులను హతమార్చానే ఉన్నది 2026 జనవరి నాటికి కమ్యూనిజం లేని దేశంగా మారుస్తామంటూ ప్రగల్బాలు పడుతున్నారు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారధతం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు ఉచిత హామీలు ఇచ్చి ఓటు బ్యాంకుగా ప్రజలను వాడుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ప్రజా సమస్యల కంటే దేశంలోని మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తు లైన అదానీ అంబానీ లే ప్రధాన మంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీ లు అమలు చేయుటకు డబ్బులు లేవంటూ దాట వేస్తున్నారని విమర్శించారు. దేశంలో నాటి నుండి నేటి వరకు పేద ప్రజల ప్రక్షాన నిలబడి విప్లవకారులు 11 లక్షల ఎకరాల పోడు భూమి కొట్టించి పంచిన చరిత్ర ఉందని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల ప్రక్షాన నిలబడేది విప్లవ కారులేనని గుర్తు చేశారు. అదే వారికి ఇచ్చే నిజమైన నివాళి లని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు పార్టీ సబ్ డివిజన్ నాయకులు లింగంపల్లి లింగన్న గ్రామ నాయకులు భీముడు రమేష్ వెంకన్న సురేష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బాల రక్షా భవన్ లో జువనైల్ జస్టిస్ బోర్డ్ ఏర్పాటు

## ఈనెల 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ నిర్వాహణ పై సమీక్ష

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 06**

మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన జువనైల్ జస్టిస్ బోర్డ్ ప్రతి గురువారం బాల రక్ష భవన్లో విధులను నిర్వహించనున్నదని ఈ బోర్డు కు మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణ తేజ్ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ గా ప్రతి గురువారం ప్రతి గురువారం విధులు నిర్వహించనున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. గురువారం న్యాయమూర్తి కోర్టు సమావేశ మందిరంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలలు నేరం చేసినట్లయితే వారిని నేరస్తులుగా కాకుండా చట్టంతో ఘర్షణ పడిన



వారుగా గుర్తించి వారిని సాధారణ న్యాయస్థానాలలో కాకుండా జువనైల్ జస్టిస్ బోర్డు ద్వారా విచారిస్తారని అన్నారు. ఇటువంటి బాలురకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి జువనైల్ జస్టిస్ బోర్డు వద్దే ఐదుగురు న్యాయవాదులతో కూడిన న్యాయ సహాయ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ 15న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలని న్యాయమూర్తి పోలీసులకు పిలుపునిచ్చారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని



షాకెల్లి పోలీసు అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ పరిష్కార ప్రక్రియను సమీక్షించారు.

నవంబర్ 15న జరిగే లోక్ అదాలత్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మహబూబాబాద్ మరియు తొర్రూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు తిరుపతిరావు మరియు కృష్ణ కిషోర్, జిల్లా న్యాయస్థానం పరిపాలనాధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ పనులపై కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యవేక్షణ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 06**

నగర పారిశుధ్య పనులను మెరుగ్గా చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పారిశుధ్య అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం రోజు కరీంనగర్ పర్యటన నేపథ్యంలో నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ గురువారం రోజు పారిశుధ్య పనులతో పాటు గవర్నర్ రూట్ మ్యాప్ ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. కరీంనగర్ లో గవర్నర్ వెళ్లే రూట్ మ్యాప్ ప్రకారం అధికారులతో కలిసి అలుగునూర్, ఎన్టీఆర్ జంక్షన్, బద్ధం ఎల్లరెడ్డి జంక్షన్, కామన్, వన్ టౌన్ జంక్షన్, బస్టాండ్



మీదుగా ప్రతిమ, గీతాభవన్ రాంనగర్, చింతకుంట జంక్షన్ నుండి శాతావాహన యూనివర్సిటీ వరకు పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం కలెక్టరెట్ ఆవరణలో పారిశుధ్య పనులతో పాటు నూతనంగా నిర్మాణం చేసిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పారిశుధ్య పనులు, గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ... నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలన్నారు. రోడ్ల పై ఎక్కడ చెత్త కనబడకుండ పారిశుధ్య అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. రహాదారుల వెంబడి డివైడర్ల పక్కన ఇసుక రేనువులు రేకుండ శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, డీఈ శ్రీనివాస్ పారిశుధ్య ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషితో కిష్టాపురంలో సిసి రోడ్లు నిర్మాణ పనులు

**మహబూబాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 6**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం కిష్టాపురంలో రొడ్డు వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందికరంగా మారి బురదమయంతొ ఉన్నటువంటి ఈరొడ్డుని గుర్తించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్శిక రాజు ఈవిషయాన్ని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం చూసి దానిని దృష్టిలో పెట్టుకొని నేను ఎలా అయినా రోడ్డు నిర్మించాలని సంకల్పం తో గతఎంతో కాలం నుంచి నిరీక్షిస్తున్న గ్రామంలో రోడ్డు లేని పరిస్థితి ఏర్పడినది రోడ్లు లేక అవస్థ పడుతున్నటువంటి కిష్టాపురం గ్రామ ప్రజలు యొక్క ఆకాంక్ష మేరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి మరియు మాజీ ఎంపీటీసీ %డ% బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ



నాయకుడు సనప సోమేశ్ దృష్టికి తీసుకెళ్లగానే ఈ రోడ్డుతో కలిపి సుమారు కాచనపల్లి గ్రామపంచాయతీ చింత రేవు వాగు బ్రిడ్జి కి నాలుకోట్లు మంజూరు మరియు 35 లక్షల సిసి రోడ్లు ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శక రాజు సి సి రోడ్లు ఇట్టి విషయాన్ని తీసుకెళ్లగా తక్షణమే నిధులు మంజూరు చేయించి కిష్టపురంలో సి సి రోడ్డు నిర్మాణ పనులు స్టార్ట్ చేయడం జరిగింది మా విన్నపాన్ని మన్నించి మాకు రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కి మరియు సనప సోమేశ్ కి కిష్టాపురం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నం ఎల్లప్పుడూ మీకు కాంగ్రెస్ ప్రభుత్వంనికి అండదండగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు పాల్గొన్న గ్రామ పెద్దలు ఇరుప కోటయ్య భూక్యా రామేష్ ఇరుప సమ్మయ్య ఇరుప క్రిష్ణ ఇరుప కరుణాకర్ ఇరుప మహేష్ ఇరుప రాజేష్,సురేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.06)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామావాసి ఇటీవల ప్రమాదవశాత్తు తలకు గాయమై యశోద



హాస్పిటల్ లో శస్త్ర చికిత్స జరిగి,అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న బిక్షపతి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి,తమ వంతు సహాయంగా రూ.10,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ సందర్భంగా గూడూరు కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్,బింగి శ్రీనివాస్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బిక్షపతిని సందర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

# అధ్వానంగా జాతీయ రహదారి 63,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:**





మంచిర్యాల-చెన్నూర్ ప్రధాన రహదారి లో భీమారం మాంతమ్మ ఆలయం వద్ద వాగుపై ఉన్న బ్రిడ్జిని గత కొన్ని రోజుల క్రితం లారీ ఢీకొనడంతో ధ్వంసం అవ్వడంతో దానిని పునర్నిర్మించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని , జాతీయ రహదారిపైకి పైకి చెట్ల కొమ్మలు రావడంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే జాతీయ రహదారుల అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

## భీమారం గ్రామపంచాయతీ లోఅధ్వానంగా పారిశుధ్యం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:**



భీమారం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య విభాగం అస్తవ్యస్తంగా తయారైంది, బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారిలో రామాలయం వద్ద డ్రైనేజీ నిండుకుండలా ఉండడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుంది కాబట్టి వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆ దారి గుండా ప్రయాణించే ప్రజలు కోరుచున్నారు

## అంగన్వాడి పిల్లలకు పౌష్టిక ఆహారం అందజేయాలి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:**



అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టిక ఆహారం అందజేయాలని భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ అన్నారు, గురువారం రోజున భీమారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు, కార్యక్రమంలో వారి వెంట భీమారం మండల విద్యాధికారి గోపాలరావు ఉన్నారు

# ఎం జె పి సైదాపూర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**జనసముద్రం న్యూస్ సైదాపూర్ నవంబర్ 06**



గురువారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు (బాలురు ) గురుకుల, సైదాపూర్ మండల పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 62 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఎం జె పి టి బి సి డబ్ల్యూ ప్రిన్సిపాల్ ఆఖ్యారపు రాణి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరముల నుండి మన ఎం జె పి పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు లు ఇవ్వడము, గణితము మరియు సైన్సు సబ్జెక్టులలో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి బహుమతులు అందించడం, డిక్షనరీలు ఇవ్వడం లాంటివి చాలా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ సెక్టార్ లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని,సమాజంలో కూడా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధురమ్మ ట్రస్టు సేవలు అభినందనీయం, అమూల్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బి రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీధర్, ఆదిత్య, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, నవంబర్ 6, మెదక్ జిల్లా:**



ఎస్ ఎస్ ఫౌండేషన్ వారి సహకారం తొ సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందాపూర్ గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ కు 50 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ, ఎస్ ఎస్ దేషన్ అధ్యక్షులు నాని గౌడ్, మౌనిక రెడ్డి పాల్గొన్నారు

## తన్నీరు సత్యనారాయణ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.06)జనసముద్రం న్యూస్ భువనగిరి:-**



హైదారాబాద్ నార్సింగి ఓం కన్వెన్షన్ హాల్లో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని దివంగత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి.వారితోపాటు మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ నాయక్,గాదారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపజేయాలి

### 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో కలెక్టర్ కు వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.06)జనసముద్రం న్యూస్

భువనగిరి:-




విద్య,ఉద్యోగాలు,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,అదేవిధంగా 9వ షెడ్యూల్ చేర్చాలని కోరుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర నాయకులు వినోద్ యాదవ్,నల్ల నరేందర్,జిల్లా కన్వీనర్ శాంతికుమార్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు గురువారం రోజున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెం.3,4 ద్వారా మార్చ్ 2025లో విద్య,ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది.ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7 నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం పై ఒత్తిడి పెంచి 9వ షెడ్యూల్ అమలు చేయించే బాధ్యతను తన పై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ అంశంపై కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేషన్స్ ఉప వర్గీకరణ చేయాలన్నారు.అత్యంత వెనుకబడిన వర్గాలకు సామజిక న్యాయం జరిగేలా చూడాలని కోరారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినా,మొదటి సంవత్సరంలో కేటాయించిన రూ.9,200 కోట్లలో కేవలం రూ.2,068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య,ఉపాధి,ఆర్థిక అభివృద్ధి కోసం మొత్తం రూ.40,000 కోట్లు తక్షణమే ఖర్చు చేయాలని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో చేసిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు,కమిషన్లు,బోర్డులు,సలహా మండళ్లలో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ,ఎస్ ఎస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇది సామాజిక న్యాయం,సమాన అవకాశాలు,తగు ప్రాతినిధ్యం,రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నామని తెలిపారు.మా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు లింగస్వామి,గాలయ్య,రాఖేష్,సందీప్,శ్రీకాంత్,నరేందర్,రవికుమార్,కిరణ్,మహేష్,నవీన్,సాయి కుమార్,ఉప్పలయ్య,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు జంబో గొడుగుల పంపిణీ

### ప్రజాసేవలో మహబూబాబాద్ రోటరీక్లబ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 4




మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. గురువారంనాడు కురవి వీరభ్రహ్మేంద్రస్వామి ఆలయ పరిసరాల్లో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే నిరుపేద మహిళలకు ఎండనుండి రక్షణగా జంబో గొడుగులు అందజేశారు. అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్, కార్యదర్శి జంగాల విజయ్ కుమార్, సెక్రెటరీ శంతన్ రామరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథిగా కురవి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మహబూబాబాద్ రోటరీక్లబ్ ఎన్నో ప్రజాయుత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. అందులో భాగంగా ఈరోజు నిరుపేదలకు గొడుగులు పంపిణి చేశామన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు, విద్యార్థినులకు సైకిళ్లు, వికలాంగులకు వీల్ చైర్లతో పాటు సామాజిక రుగ్మతలపై నిరంతరం మహబూబాబాద్ రోటరీక్లబ్ పోరాడుతూనే ఉందన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, సీనియర్ రొటేరియన్లు వద్దుల సురేందర్ రెడ్డి , బిక్కి వెంకటేశ్వర్లు, సాధు మహిపాల్ రెడ్డి, బోనగిరి గిరిధర్ గుప్తా, జంగాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ రోజుకు చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల బంద్

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.06)జనసముద్రం న్యూస్

భువనగిరి:-



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరవధిక బంద్ నేడు నాలుగవ రోజుకూ కొనసాగింది.ఈ సందర్భంగా గురువారం రోజున భువనగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యాలు ధర్నా నిర్వహించారు.అనంతరం డి.ఏ.ఓ రాధ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల అసోసియేషన్,మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాలుగవ రోజు కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలు బంద్లో పాల్గొన్నాయి.కళాశాలల ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దెబ్బతింటోంది.ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి.స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మరింత తీవ్రంగా జరుగుతాయి అని అన్నారు.శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యతతో వ్యవహరించాలి.ప్రైవేట్ కళాశాలలు విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.బకాయిలు విడుదల చేస్తేనే కళాశాలలు సజావుగా కొనసాగుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్,జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మనిపాల్ రెడ్డి,అలాగే పలు కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# తన్నీరు హరీష్ రావు పితృవియోగం పరామర్శించిన మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06



మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఇటీవల పితృవియోగం కలిగినందున మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్.వారి నివాసానికి చేరుకొని హరీష్ రావు ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తండ్రి కి ఘనంగా నివాళు లర్పించారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్, నవీన్,శ్రీధర్ గౌడ్, కోటేశ్వర్, రాజు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# జోరు మీద ఉన్న కాంగ్రెస్ ప్రచారం

కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 06



టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హిమాంగూడ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, ప్రజాసేవ పట్ల కట్టుబాటున్న నాయకుడిగా నవీన్ యాదవ్ ను గుర్తించారని, ఆయనను విశ్వసించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ విజయం నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపును ఇస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై గట్టి విశ్వాసం ఉంచారని, ఆ నమ్మకం ఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతిబింబిస్తుందని తెలిపారు. నవీన్ యాదవ్ విజయం ఆ ప్రజా విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమములో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కోరే రాజకుమార్, మహమ్మద్ జాఫర్ రాజేందర్, రాజేష్ సాయిబుద్దీన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ కళాశాల తరలింపును ఉపసంహరించుకోవాలి : మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ.

మణుగూరు, నవంబర్ 6, జన సముద్రం న్యూస్.



మణుగూరు లోని జి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం కృష్ణసాగర్ అడవి ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనకకు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి, రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్ కి,ముఖ్య మంత్రి కార్యాలయానికి, విద్యాశాఖ మంత్రి, గవర్నర్ కు వినతి పత్రాలు అందజేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా పాల్వంచ దుర్గ విలేకరులతో మాట్లాడారు.కళాశాలను తరలిస్తే విద్యార్థులకు దూరాభారం అవుతుందని, గ్రామీణ విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం కోసం ఏర్పాటుచేసిన కళాశాలతో విద్యార్థులకు సింగరేణి, బి టిపిఎస్, వంటి సంస్థల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రియల్ ఎక్స్పోజర్ లాంటి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కానీ కాలేజీని అడవి ప్రాంతానికి తరలించడం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందన్నారు. సరైన రవాణా, మొబైల్ సిగ్నల్,వైద్య సదుపాయాలు, రాత్రి వేళలో భద్రతా సమస్యలు తలెత్తుతయన్నారు. బీటిపిఎస్ పరిశ్రమ నుండి 1.30 కోట్ల సిఎస్ఆర్ అభివృద్ధి నిధులతో ప్రారంభమైన కళాశాలను మరో మండలానికి తరలించి స్థానిక విద్యార్థులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబో ని హెచ్చరించారు. ఈ చర్య న్యాయ బద్ధం కాదని ప్రభుత్వం విద్యాశాఖ కళాశాల తరలింపు నిర్ణయాన్ని వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజన విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.



REPRESENTATION

Dt: 06/11/2025

To
1. The Hon'ble District Collector,
Office of the District Collector,
Collectorate Complex,
Kothagudem - 507101,
Bhadradri Kothagudem District,
Telangana State.
2. The Project Officer,
Integrated Tribal Development Agency (ITDA),
Bhadrachalam - 507111,
Bhadradri Kothagudem District,
Telangana State.
3. The Commissioner,
Commissionerate of Technical Education,
Government of Telangana,
Vidyabhavan, Nampally, Hyderabad - 500001,
Telangana State.
4. The Secretary to Hon'ble Chief Minister,
Chief Minister's Office,
BRKR Bhavan, Tank Bund Road, Hyderabad - 500063,
Telangana State.
5. The Personal Secretary to Hon'ble Minister (Education),
Office of the Hon'ble Minister for Education,
Government of Telangana, BRKR Bhavan, Hyderabad - 500063.
6. The Personal Secretary to the Secretary to Government (Education),
School Education Department,
Secretariat, Hyderabad - 500022,
Telangana State.
7. The Hon'ble Governor of Telangana,
Raj Bhavan, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 500082,
Telangana State.

Subject: Humble request regarding the shifting of GMR Polytechnic College, Manuguru to a remote location.

Respected Madam/Sir,

We, the people of Manuguru — especially the tribal and rural students — would like to bring to your kind attention a serious issue regarding the shifting of GMR Polytechnic College, Manuguru to a far and inaccessible location.

Page 1 of 3

INWARD SECTION
I.T.D.A., BHADRACHALAM

# బై ఎలక్షన్ ప్రచార యాత్రలో మైనంపల్లి హనుమంతరావు మంత్రి శ్రీధర్ బాబు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 06

జూబ్లీహిల్స్.శ్రీనగర్ కాలనీ లో నవీన్ యాదవ్ బై ఎలక్షన్. ప్రచార యాత్రలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి శ్రీధర్ బాబు మైనంపల్లి టీం మరియు మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, బి బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ బి.కె శ్రీనివాస్ రావు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొనడం జరిగింది



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తి

### ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 06



మల్కాజిగిరి: కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తి పోలీసుల వ్యవహారంతో మనస్తాపానికి గుర్రై, కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అనే వ్యక్తిని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అతని బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ 120 నమోదైనట్లు పోలీసులు తెలిపారు.మీన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అనంతరం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు.స్థానికులు అతడిని ఆపడానికి ప్రయత్నించినప్పటికీ అప్పటికే మంటలు వ్యాపించడంతో ఘటనా స్థలంలోనే దుర్మరణం పాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్ర బాగాన నిలపాలి ::

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్.6**






మహబూబాబాద్, జిల్లాజాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన నిలపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరం లో వైద్యాధికారులు, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంధి తో మాత శిశు సంరక్షణ, క్షయ వ్యాధి నియంత్రణ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలా పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ఇందుకొరకై జిల్లాలో బయ్యారం, కొత్తగూడ, గూడూర్, డోర్నకల్, తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదురు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదారణ ప్రసవాల ప్రోత్సాహక' కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంధి పైన తెల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీలను తరలించి ప్రసవాలను చేయించాలని, గర్భిణి ల ప్రసవం కోసం అంచనా వేసిన తేదీ పట్టికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సిబ్బంది వద్ద వుండాలని అన్నారు.

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంధితో ఈ నెలలో ఎన్ని సాదారణ ప్రసవాలను చేయిస్తారని అడుగుతూ ఒక వేళ చేయని ఎడల చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.అనంతరం క్షయవ్యాధి నియంత్రణ పై జరిగిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. క్షయ వ్యాధిని (టీబీ) అంతమొందించేందుకు క్షయ రహిత సమాజమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని 2030 నాటికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమం ద్వారా ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతుందని. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు టీబీ రోగులకు పోష కాహారానికి ఆర్థిక సాయం అందించనున్నారని, జిల్లాలో టీబీ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగు తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ క్షేత్ర స్థాయీ సిబ్బంధి క్షయ నివారణలో పాలు పంచుకోవాలని అన్నారు.

ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్లు విజయకుమార్, శ్రవణ్ కుమార్, ప్రత్యూష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు, రాజు, గీత, పురుషోత్తమ్, శారద, రామకృష్ణ, స్వామి, ఎన్హెచ్ఎం డిపిఓ నీలోహన, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సభ్యత్వ నమోదు ప్రారంభం

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

## జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత కోసమే సభ్యత్వ నమోదు



మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అభిరామ్ టవర్స్లో నిర్వహించిన సమావేశంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలస్వామి, చేకూరి వినోద్,మక్కెన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.... జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేయడమే సభ్యత్వ నమోదు ఉద్దేశమని తెలిపారు. ప్రెస్ క్లబ్ ద్వారా పాత్రికేయుల హక్కులను కాపాడుతూ, వారికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కొత్తగా సభ్యత్వం పొందుతున్న పాత్రికేయులు క్లబ్ నియమావళిని కచ్చితంగా పాటించాలని, జర్నలిస్టుల విలువలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి చేకూరి వినోద్, కోశాధికారి పల్లపోతు ప్రసాద్, సహాయ కార్యదర్శిలుగా బిక్కీ లక్ష్మణ్ వేములకొండ రాము,దుబాసి రాజేష్,ప్రచార కార్యదర్శులు వేముల నవీన్ కుమార్, చల్లా శ్రీనివాసరెడ్డి,కటికల శ్యామ్,కోట వెంకట్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ 50 కుటుంబాలకు సోలార్ లాంప్స్ పంపిణి.

**కరకగూడెం,నవంబర్ 6,జనసముద్రం న్యూస్.**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం ,పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న నీలాద్రిపేట గ్రామంలో 50 వలస ఆదివాసి కుటుంబాలకు, ఆధార్ సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ 50 సోలార్ లాంప్స్ పంపిణి చేశారు. తోలెం రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేదని వర్షాలు పడుతున్న ఈ కాలంలో, రాత్రి సమయంలో ఇంటిలో వెలుతురు లేక పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామంలో విద్యార్థులు చదువుకోలేక, పెద్దలు రాత్రి పనులు చేసుకోలేక, భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యను గుర్తించి సోలార్ లాంప్స్ 50 కుటుంబాలకు అందజేశారు. రాత్రి సమయంలో వెలుగు, భద్రత, కలుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రామన్ శక్తి ఫౌండేషన్ ప్రతినిధులు నవ్యోదయ, హేమ, దినేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామ స్వామి, అంగన్వాడీ టీచర్, స్వర్ణలత, ఆధార్ సంస్థ వాలంటీర్ ఈ సం రాజబాబు, గ్రామ పెద్దలు,మాడరామ్, పిరోజ్ కుమార్, దేవయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదరణ ఫౌండేషన్ లో ఘనంగా కోట సిదార్ధరాయ్ పుట్టినరోజు వేడుకలు...



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లిఆదరణ సేవ ఫౌండేషన్ లో ఇల్లూరు గ్రామ వాస్తవ్యులు కోట జమలయ్య శ్రీమతి శాంతమ్మ ముద్దుల మనవడు కోట వరుణ్ శ్రీమతి సుమతి కుమారుడు కోట సిద్ధార్థ రాయ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సిద్ధార్థ రాయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు

మధిర రెస్క్యూ టీం

ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# బ్రిడ్జి కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



## మా బాధలు ఎవరు పట్టించుకోరా...

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..**

మధిర మండలం, ఇల్లూరు గ్రామంలో ఆంధ్ర-తెలంగాణ ప్రాంతంలో దుర్మార్గ పరిస్థితిగా ఉన్నటువంటి రోడ్డు.సరిహద్దు ప్రాంతాల మధ్య ఉన్న ఇల్లూరు వాగు బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తి కావటం వల్ల డైవర్షన్ రోడ్డుని నామమాత్రంగా వేశారు. ఆ డైవర్షన్ రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి గుంటలు పడి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. కొంతమంది దాతలు నాలుగు ట్రక్కులు మట్టి పోయించారు. ప్రభుత్వ అధికారులకు, బ్రిడ్జి కాంట్రాక్టర్కు ప్రజలంటే ఇంత నిర్లక్ష్యమా? రైతులను, ప్రజలను ప్రయాణికులను ఎందుకింత ఇబ్బందులు పాలు చేస్తున్నారు అని ఆంధ్ర- కోణతమాత్మకూర్, తెలంగాణా - ఇల్లూరు గ్రామానికి చెందిన ప్రజలు, ప్రయాణికులు, అధికారులపై కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వార్డులో పర్యటించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.06) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో 7వ వార్డులో పర్యటించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ 15 లక్షల నిధులతో ఎర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను,అదేవిధంగా కరీంగూడ నందు మంచి నీరు పైప్ లైన్ మరమ్మతుల పనులను పరిశీలించడం జరిగిందని,రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత మైన సిమెంట్ కాంక్రిట్ ఉపయోగించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాకేష్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోండలో కాడన్ సర్చ్

**జన సముద్రం న్యూస్ 6 అక్టోబర్ బిజినపల్లి మండలం**



బిజినపల్లి మండల పరిధిలో వెలుగొండ ప్రైమరీ స్కూల్ దగ్గర ఉదయం 6 నుండి 7 వరకు వాహనాలను సీజ్ చేయడం జరిగింది. టు వీలర్ 47 త్రీ వీలర్ 3 ఫోర్ వీలర్ 4 ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డియస్ పి.సిఐ.యస్ పి.తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడల గ్రౌండ్ ను పరిశీలించిన పలువురు అధికారులు, నాయకులు.

**పినపాక, నవంబర్ 6, జనసముద్రం న్యూస్.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం,ఈ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు జరుగుతున్న నేపథ్యంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పినపాక ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని పాఠశాల క్రీడా మైదానాన్ని పరిశీలించారు. 33 జిల్లాల నుండి క్రీడాకారులు వస్తున్న కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏజెన్సీకి తలమానికంగా క్రీడలు నిలవాలని పలు సూచనలు చేశారు. అన్ని శాఖల అధికారుల సమన్వయం తప్పనిసరి అన్నారు. వీరితోపాటు పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం సందర్శించారు. గురువారం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీను , కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్, సంపత్ తో కలిసి గ్రౌండ్ పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కబడ్డీ క్రీడల నిర్వహణ వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్రానికి ఈ క్రీడలు గర్వకారణంగా నిలవాలని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# నవంబర్ 8న వెల్దుర్తి లో ప్రజాదర్బార్

## పాల్గొననున్న మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 6:**
8.11.2025 అనగా శనివారం ఉదయం 8.30ని.లకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడును. కావున నియోజకవర్గం లోని ప్రజలందరూ ఈప్రజాదర్బార్కార్యక్రమంను సద్వినియోగపర్చుకోవాలని కోరుతున్నారు.



# బాలిక విద్యార్థులకు చట్టాలపై అవగాహన.. ఎస్ఐ సమందరవలి



మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సమందరవల్లి

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి నవంబర్ 6**
మండల కేంద్రమైన వెల్దుర్తి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఐ సమందరవల్లి గురువారం పాఠశాలను సందర్శించి బాలికల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు..

ఈ సందర్భంగా ఎస్ఐ సమందరవలి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..
విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని.. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు తమని తాము ఎలా రక్షించుకోవాలో వంటి చట్టాలపై టోల్ ఫ్రీ నెంబర్స్ వంటి అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు..
అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.. తదుపరి పాఠశాల విద్యార్థులు డ్రగ్స్ వద్దు.. విద్య కావాలి ప్లాకార్డులను చేత పట్టుకొని ఎస్ఐతో ప్రతిజ్ఞ చేశారు.. విద్యార్థులు ఎస్ఐ సమంధర్వలి కి పుష్ప గుచ్చాలు అందజేసే దుశ్యాలు వాళ్ళతో ఘనంగా సన్మానం చేశారు..
తథానంతరం ఎస్ఐ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామీణ యువత క్రీడలో రాణించాలి.

## యువకులకు వాలీబాల్, నెట్ అందించిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

**జనసముద్రం న్యూస్ ఇల్లంతకుంట నవంబర్ 06**
గురువారం రోజు ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్,నెట్ బహుకరించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.
ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.
తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్,నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

## జ్యోతి వెలిగించి ప్రారంభించిన కలెక్టర్ పమేలా సత్పతి





**జనసముద్రం న్యూస్ కరీంనగర్, నవంబర్ 06**
మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయిస్పోర్ట్స్మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.
జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6,7,8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,ప్రిన్సిపాల్జగన్నాథం,ఇతరఅధికారులుపాల్గొన్నారు

# రోడ్ల కి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించండి

## మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి



**జనసముద్రం న్యూస్ ,(నవంబర్ 6)**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుంచి లక్ష్మీపురం అయ్యోరు పల్లి నుంచి రామన్నపేట రత్నంపేటకు వెళ్లే రహదారి మధ్యలో రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా పనికిరాని తుమ్మ చెట్లు పిచ్చి చెట్లు రోడ్డుకు ఆనుకొని ఉండడంవల్ల ఇటువైపుగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి రాత్రి సమయంలో అయితే పెద్ద వాహనాలు వస్తే ద్విచక్ర వాహనదారులకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రమాదాలకు నిలయంగా మారే పరిస్థితిలు ఇక్కడ దాపురించినాయి. జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రాంగం రోడ్డుకు ఇరువైపులాఉన్న పనికిరాని చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ అధికార యంత్రంగానికి మరియు రోడ్ల భవనాల శాఖ అధికారి యంత్రాంగానికి పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురుజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# గన్నవరం మాజీ ఎమ్మెల్యే డా. వల్లభనేని వంశీ మోహన్ పరామర్శ:

## అస్వస్థతతో బాధపడుతున్న ఎంపీటీసీ మాతృమూర్తికి భరోసా.



**గన్నవరం: నవంబర్ 6 జన సముద్రం ప్రతినిధి సురేష్**
విజయవాడ రూరల్ మండలంలో ముఖ్య నాయకుడిగా ఉన్న ఎంపీటీసీ గంగుల శ్రీనివాస్ తల్లి గతకొంతకాలంగాఅనారోగ్యంతోబాధపడుతున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వెంటనే, డా.వల్లభనేని వంశీ మోహన్ తమ రాజకీయ, వ్యక్తిగత అనుబంధానికి విలువనిస్తూ, ఎనికేపాడులోని శ్రీనివాస్ ఇంటికి చేరుకున్నారు. అండగా ఉంటానన్న భరోసా ఈ సందర్భంగా, వల్లభనేని వంశీ మోహన్ అనారోగ్యంతో ఉన్న శ్రీనివాస్ మాతృమూర్తిని దగ్గరగా చూసి,ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందుతున్న వైద్య చికిత్స,సదుపాయాల వివరాలనుకుటుంబసభ్యులనుఅడిగితెలుసుకున్నారు. మీరు ధైర్యంగా ఉండండి అమ్మగారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైతే నేను పూర్తిగా అండగా ఉంటాను. మీకు ఎలాంటి సహాయం కావాలన్నా,ఏ సమయంలోనైనా నా సహాయం ఉంటుంది అని వంశీ మోహన్ గంగుల శ్రీనివాస్ తోపాటువారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. పరామర్శ సమయంలో వంశీ మోహన్ కొద్దిసేపు శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి,వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.
ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని హామీఇవ్వడంద్వారా,వారిపైతమకున్న అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు.
రాజకీయనాయకులుతమ కార్యకర్తల కుటుంబాల్లోని కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం అనేది ప్రజా జీవితంలోఅత్యంత ముఖ్యమైన అంశం. డా. వల్లభనేని వంశీ మోహన్ ఇలాంటి సందర్భాలలో ముందుండి,కేవలం మాటలతో కాకుండా,చేతల్లోనూ మానవత్వాన్ని ప్రదర్శించడం అభినందనీయం.
ఎంపీటీసీ గంగుల శ్రీనివాస్ తల్లిని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడం ద్వారా,వల్లభనేని వంశీ మోహన్ తమకు కార్యకర్తలు,వారి కుటుంబాలు ఎంత ముఖ్యమో మరోసారి నిరూపించారు.
ఈ పరామర్శతో శ్రీనివాస్ కుటుంబం ఆయనపై మరింత విశ్వాసం పెంచుకుంది.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామికి విన్నపం : యార్లగడ్డ



**గన్నవరం: నవంబర్ 6 జనసముద్రం ప్రతినిధి సురేష్**
కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు తోడుగా వుండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో యార్లగడ్డ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కూటమి పాలనలో అభివృద్ధికి ఆటంకాలు కలుగకుండా చూడాలని వెంకన్న స్వామిని కోరుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు. గన్నవరం అభివృద్ధికి తోడుగా ఉండాలని, రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్న పరిశ్రమల ఏర్పాటుకు స్వామివారు అండగా ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పాడిపంటలు సంవృద్ధిగా పండి రైతులందరూసుఖసంతోషాలతో ఉండేలా చూడాలని స్వామికి మొక్కుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు.

# బాధ్యతగా వ్యవహరిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

## వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి ఐపీఎస్







**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 6)**
బాధ్యతగా వ్యవహరిద్దాం-రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం.
ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి.
మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.
వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలి.
వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్.
రోడ్డుప్రమాదాలనునివారించేందుకువాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన వేములవాడ అదనపు ఎస్పీ .
ఈసందర్భంగావేములవాడఅదనపుఎస్పీమాట్లాడుతూ .ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు.
నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం. కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్.
మద్యం సేవించి వాహనాలు నడపడం.
ఓవర్ లోడ్ రాంగ్ రూట్లో ప్రయాణించడం కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.
భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్లప్రమాదాలునివారించవచ్చని,ప్రతివాహనదారుడు వాహనాలకండిషన్ఎప్పటికప్పుడుతనిఖీ చేసుకోవాలి. పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని మద్యం సేవించి సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.
ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు. ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.
అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు.
అంతకుముందు తిప్పాపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగింది.
ఈసమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఎస్.ఐ లురామ్మోహన్ రాజు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపు




**జనసముద్రం న్యూస్ నవంబర్:06**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను ఆధునికంగా సురక్షితంగా పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మోడల్ అంగన్వాడీ డిజైన్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు సౌకర్యాలు భద్రత సౌందర్యం పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలగు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ప్రారంభ బాల్య సంరక్షణ విద్య కోసం అంగన్వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు
డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ12 లక్షల నుండి రూ20 లక్షల మధ్య కన్సల్టెన్సీ ఫీజులతో సహా ఉండాలని సూచించారు బిల్ట్అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి ఆట స్థలం అధ్యయన ప్రాంతం వంటగది నిల్వ గది టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు అలాగే ఈ డిజైన్ 30నుండి 40 మంది పిల్లలు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించగల విధంగా ఉండాలని సూచించారు డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టుల కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్వాడీ కేంద్రాలకునమూనాప్రాజెక్టుగాఉపయోగించబడుతు ందని తెలిపారు.
డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు collectorbdd@telangana.gov.in అనే ఇమెయిల్కి పంపవచ్చని తెలిపారు
సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుంది మూల్యాంకన సమయంలో కార్యాచరణ ఆవిష్కరణ స్థానిక పదార్థాల వినియోగం ఖర్చు సమర్థత స్థిరత్వం మరియు ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది
జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి భద్రత సృజనాత్మక వాతావరణం విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ పేర్కొన్నారు
జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు ఇంజనీర్లు డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి చిన్నారుల కోసం సురక్షితమైన స్ఫూర్తిదాయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు

# ఫారెస్ట్ భూముల అక్రమాలపై ఆరోపణలు విలేకరులపై బెదిరింపులు!



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 6)**
కోనరావుపేట మండలంలోని మరిమడ్ల, గొల్లపల్లి, వట్టిమల్ల. కొండాపూర్ గోవిందరావుపేట తండా గ్రామాల్లో ఫారెస్ట్ భూములపై భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయనే సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమాలపై మీడియా ప్రతినిధులు వార్తలు రాస్తే వీడియోలు ఫోటోలు ప్రచురిస్తే ఫారెస్ట్ అధికారులు ప్రభావవంతులు విలేకరులను టార్గెట్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఇటీవల స్థానికంగా వార్తలు రాస్తే టిప్పర్లతో తొక్కిస్తాం అన్న బెదిరింపులు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.
భూమి అనేది సబ్బండ కులాలకు అతీతంగా అందరి హక్కు అని ప్రజలు చెబుతున్నారు. ఒక్క కులం వారికి మాత్రమే భూములు కేటాయించడం సమాజ న్యాయానికి విరుద్ధం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
నాడు నక్సలైట్లు ఉన్నప్పుడు ఒక్క చెట్టును కూడా నరికేందుకు ప్రజలు భయపడేవారని కానీ ఇప్పుడు ఫారెస్ట్ అధికారుల కళ్లముందే అడవులను నరికేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.
ఈ నేపథ్యంలో ప్రజలు ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్6:**
ఒంటిమిట్ట మండలం కోదండ రామాలయం ఎదురుగా గురువారం ప్రకృతి వనరులు ను ఉపయోగించి పండించిన ఉత్పత్తుల ను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి స్టాల్ ఏర్పాటు చెయడంజరిగినది ఈ ఉత్పత్తులను తినడం వల్ల ప్రజలకు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజెయడం జరిగినది ఏపీ సీ ఎన్ ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు జరిగినది

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 22వ రోజు అన్నదానం సందర్భంగా
# కీర్తిశేషులు సత్తి వీరెడ్డి జ్ఞాపకార్థం భార్య భాగ్యవతి చేతులమీదుగా స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:06**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.22వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు సత్తి వీరెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య భాగ్యవతి మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.



ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# భర్తను కోల్పోయిన బార్య ఆయా రత్నమ్మకు ఆర్థిక సాయం అందజేత.

**-ఏపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయా ఆర్థిక వితరణ.**
**-ఆయా భర్త మృతికి ఉపాధ్యాయులు ఆత్మ శాంతి కలగాలి.**
**-ఏపీటి యప్ ఉపాధ్యాయులకు ఆయా ప్రత్యేక కృతజ్ఞతలు.**
**ఉపాధ్యాయులకు**

**కుందుర్పి, నవంబర్ 6,జన లసముద్రం న్యూస్ :**
కుందుర్పి గ్రామానికి చెందిన ఆయా రత్నమ్మ భర్తను కోల్పోయినందున , ఆయన కుటుంబానికి ఏపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక యస్,సి కాలనీలో రత్నమ్మకు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో రూ,5,300లు నగదును అందజేశారు. గత సంవత్సరం 2024లో ఎపిటి ఎఫ్, ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కుందుర్పి మండల శాఖ నిర్వహించిన చలివేంద్రంలో పనిచేసిన కుందుర్పి గ్రామ ఆయా యస్,సి, కాలనీ కుందుర్పి పాఠశాల టి,రత్నమ్మ భర్త అకాల మరణం చెందారు.
వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. తద్వారా



ఎపిటి,యప్ కుందుర్పి మండల శాఖ వెంటనే స్పందించి ఆమెకు రూ,5,300 రూపాయలును బి,సి, తిమ్మప్ప , బి,బొమ్మయ్య రామప్ప , బి,యన్,నాగరాజు యస్,మంజునాథ్ ,డి, మైలారప్ప , టి,వరలక్ష్మి , ఆర్ ప్రియాంక , కె, సుధామణి ,జె, నింగప్ప, యస్,సి, కాలనీ పాఠశాల ,కుందుర్పి, చైర్మన్ ,కె లావణ్య ,తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సాయం అందజేసి తనను ఆదుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని సొంత నిధులతో
# తొలగించిన మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి : జనసముద్రం న్యూస్ నవంబర్ 05**
మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వీధిలో చాలా సంవత్సరాలుగా కరెంటు స్తంభం రోడ్డుకు అడ్డంగా ఉన్నది. దీంతో ఆ వీధిలో ఉన్న స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులకు గురైయ్యేవారు. ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నారు. అయితే స్థానిక ప్రజలు ఈ మధ్యకాలంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.ఏం.డి.షఫీ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల ఆదేశాల మేరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి తన సొంత నిధులతో రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు చివరికి మార్పించారు.
దీంతో ఆ వీధి ప్రజలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి , ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డికి , మార్కెట్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ కి కృతజ్ఞతలతో హర్షం వ్యక్తం చేశారు.

# షష్టి ఉత్సవాలకు భక్తుల రద్దీకి ముందస్తు చర్యలపై సమీక్షించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:06**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 25 నుండి డిసెంబర్ 2 వరకు జరగబోయే షష్ఠి మహోత్సవం ఏర్పాట్లు,భద్రతా చర్యలపై అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, డీఎస్పీ, ఆర్డీవోతో పాటు ఇతర శాఖల అధికారులు, కూటమి నాయకులు హాజరయ్యారు.బిక్కవోలు షష్ఠి ఉత్సవాలు దేశంలోనే ప్రత్యేకమైనవి.ఈసారి సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామి దర్శనానికి వస్తారని అంచనా అని ,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాఅన్నిశాఖలుసమన్వయంతోపనిచేయాలని సూచించామని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు.
ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విభాగాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపులు, వాలంటీర్ సహాయ కేంద్రాలు,రవాణా



నియంత్రణ వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులు అసహనానికి గురికాకుండా వాలంటీర్ల సహకారంతో దర్శనం చేసుకోవాలి.
ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి గణపతి ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు విరాళాలు సేకరించి కొనుగోలు చేసిన 1 ఎకరం భూమి పత్రాలను దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు.సమీక్షాకార్యక్రమంలోఅధికారులు,బిక్కవోలు మండల మరియు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరి హరాధులకు ప్రీతికరం కార్తీకమాసం.

**-మహిమాన్వితుల కార్తీక సోమవారాలు.**
**-ఘనంగా శక్తివంతమైన కార్తీక పౌర్ణమి వేడుకలు.**
**-శైవ, విష్ణు, క్షేత్రాల్లో మార మ్రెగిన శివనామ స్మరణలు....**

**కుందుర్పి, నవంబర్,6,జనసముద్రం న్యూస్:**
హరి హరాదులకు ప్రీతికరమైనది కార్తీక మాసం అని, మహా మహిమాన్వితాల కార్తీక సోమవారాలు అని వేద పండితులు పేర్కొన్నారు. ఈ కార్తీకమాసం అక్టోబర్ 22 నుంచి ప్రారంభమై నవంబర్ 18 వరకు 30 రోజులపాటు మగిసేలా కొనసాగుతాయి. బుధవారం శక్తివంతమైన కార్తీక పౌర్ణమి చాలా గొప్పదినం సందర్భంగా. మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి, నీలకంఠేశ్వర,బసవన్న,మార్కండేయ,బొమ్మలనాయుదేశ్వర, తూముకుంట హర హరేశ్వర, కన్యకా పరమేశ్వరి ,మండలి చెరువు, శ్రీ మల్లికార్జున స్వామి, తదితర ఆలయాలలో అర్చకులు, వేద పండితులు నడుమ విశేష పూజలును పరమశివుడికి చేపట్టారు. స్వామివారికి వివిధ రకాల పూలమాలలతో ,
తోరణాలతోఆలయాలునుసుందరంగాఅలంకరించారు. భక్తులు ఆలయాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో పూజలు చేసి భక్తి భావాన్ని ఆధ్యాత్మిక చింతనను చాటుకున్నారు.
శైవక్షేత్రాల్లోవచ్చినభక్తజనంశివోహం నామస్మరణలతో మారంమ్రెగాయి.పార్వతీపరమశివునికిశివలింగాలకు వేదపండితో మంత్రోచ్చారణ నడుమ విశేష పూజలు చేపట్టారు. తద్వారా హరి హరాదులను ఆలయాలను సందర్శించడం విశిష్టత చాలా ప్రత్యేకత అన్నారు. ఈ దినం గంగ స్థానం ఆచరించి ఉపవాసాలతో భక్తులు దీపారాధన చేసి విష్ణు ఆరాధన చేసి, పేదలకు దానం చేయడం చాలా గొప్ప పుణ్యఫలం అందిస్తుందన్నారు.
పరమ పవిత్రమైన కార్తీక మాసంలో జనులు ,భక్తులు 365 వత్తులతో దీపారాధన చేసిన, రాగి వేప చెట్టుకు, ఉసిరి చెట్టుకు దీపారాధన చేసిన దోషాన్ని నివారిస్తాయి. ఇలా ఆలయాల్లో దీపారాధన చేసిన ప్రజలు వెలిగించిన దీపాలచే వారి జీవితాల్లో కొత్త వెలుగులో నింపుతాయి అన్నారు.





భక్తులకు తీర్థప్రసాదాలును, అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలో ఆలయాల్లో భక్తాదులు, ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి మండలం వాటర్ షెడ్ లో జరిగిన
# 2000 పనులకు జల హారతి ఇచ్చి జాతికి అంకితం చేసిన మంత్రి సోదరుడు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం.. న్యూస్ నవంబర్ 5**
లక్కిరెడ్డిపల్లి మండలంలోని బి.ఎర్రగుడి గ్రామం నందు(పి యమ్ కే సి వై -2.0) వాటర్ షెడ్ ప్రాజెక్టులో జరిగిన 2000 పనులను రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జల హారతి ఇచ్చి పనులను జాతికి అంకితం చేయడం జరిగినది ఈ వాటర్ షెడ్ వలన



భూగర్భ జలాలు గణనీయంగా పెరగడంతో వాటర్ షెడ్ గ్రామాల రైతులు ఆనందము వ్యక్తం చేశారు. లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతమని వాటర్ షెడ్ల నిర్మాణం వలన భూగర్భ జలాలు పెరిగి రైతులు వాటిని వ్యవసాయానికి మరియు పండ్ల తోట్ల పెంపకానికి ఉపయోగపడతాయని కావున రైతులు ప్రతి ఒక్క నీటిబొట్లును ఒడిసి పట్టుకోవాలని గ్రామాలలో మరిన్ని చెక్ డ్యామ్ లు నిర్మించేందుకు రాష్ట్ర రవాణా,యువజన %ఁ%క్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి దృష్టికి వెళ్లి గ్రామాలలో నీటి నిల్వలు పెరిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రి సోదరులు ఇప్పటికే మండలంపై ప్రత్యేక దృష్టి సారించి వెలిగల్లు నుండి ప్రతి గ్రామానికి నీటిని వదిలి నీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్, వెంకటరత్నం , ఏ పి డి వాటర్ షెడ్ లక్ష్మి నరసయ్య, పి ఓ వెంకట్రామిరెడ్డి, జె ఈ నరసింహారెడ్డి, టీ ఓ పి వెంకటరమణ, దామోదర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ జయరాం, మోహన్ రెడ్డి, సురేంద్రరాజు, లక్ష్మీరాజు,సర్పంచ్ లు, వాటరషెడ్ ఛైర్మెన్లు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు..

# తరలిరండి నవంబర్ 8 9 తేదీలలో దర్శి లో జరిగే సి ఐ టి యు జిల్లా మహాసభలకు

**దొనకొండ నవంబర్ 6 జన సముద్ర :**
సిఐటియు 13వ మహాసభ దర్శిలో నవంబర్ 8 9 తేదీన ర్యాలీ బహిరంగ సభ జరపబడును. ఈ మహాసభకు కర్షకులు, కార్మికులు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లు, అంగన్వాడీలు, ఆశా వర్కర్స్, మిడ్ డే మీల్స్, వీ ఏ ఓ లు, వీఆర్ఏలు, బిల్డింగ్ వర్కర్స్, వ్యవసాయ కార్మికులు, రైతులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, తదితర రంగాల కార్మికులు దర్శిలో జరగబోయే ప్రకాశం జిల్లా సిఐటియు ప్రకాశం జిల్లా సిఐటియు మహాసభల ను జయప్రదం చేయాలని దొనకొండ మండల సిఐటియు కన్వీనర్ చి రుపల్లి అంజయ్య తెలపడం జరిగింది.
ప్రకాశం జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగాప్రైవేటీకరణవిధానాలనుఅనుసరిస్తున్నదని. వ్యవసాయరంగాన్ని దివాలా తీయిస్తున్నది. పారిశ్రామిక సంక్షోభవాన్ని నివారించుటకు చర్యలు తీసుకోవడం లేదు. పైగా కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుక వచ్చి కార్పోటు శక్తులకు ఊడిగం చేస్తున్నది. మరోవైపు ప్రజలకు ఐక్యతకు విఘాతం కలిగించే మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నది. నియంతృత విధానాన్ని అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపవాస్యం చేస్తున్నది. రాష్ట్ర హక్కులను హరిస్తూ సామెత స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడుతున్నది. కార్మిక వర్గ పోరాటాలు



పెరుగుతున్నాయి. రాబోయే కాలంలో ఈ ఉద్యమాల ఉధృతికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సిఐటి పిలుపునిస్తుంది.
గత ప్రభుత్వ అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్రంలో ఉద్యమాలు నడిచాయి. ఆ ప్రభుత్వం ఓడిపోయి టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ నేడు ఆ హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పెంపుదల ఆర్థిక కోరికల పరిష్కారం చేయడం లేదు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది జీతాలు వేతనాలు పెంచడం. రెగ్యులరైజేషన్ ఊసే లేదు, స్కీము వర్కర్ల వేతనాలు పెంపుదల, ఉద్యోగ భద్రత చట్టబద్ధత సౌకర్యాలు అమలుకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. అసంఘటితకార్మికులసంక్షేమం గురించి పట్టించుకోవడం లేదు. పైగా పని గంటలు పెంచుతున్నది కార్మికుల హక్కుల భంగం కలిగించే అనేక అంశాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నది. జిల్లాలో పారిశ్రామిక సంక్షోభం కారణంగా కార్మికుల ఉపాధి తగ్గిపోతున్నది. వన్ పిక్, దొనకొండ పారిశ్రామికంగా కార్రిడార్,నింజులలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలు ఊసులేనందున నిరుద్యోగులకు ఉపాధి దక్కటం లేదు. ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుపై ప్రభుత్వం శ్రద్ధ చూపటం లేదు. ఈ నేపథ్యంలో కార్మిక వర్గాలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు భావిస్తున్నది అందులో భాగంగా దర్శిలో జరిగే ప్రదర్శన బహిరంగ సభకు తల్లి రావాలని సిఐటి ప్రకాశం జిల్లా కమిటీ విజ్ఞప్తిస్తుందని ప్రకాశం జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలా సుబ్బారావు మాట్లాడటం జరిగింది. ఈ ప్రచార జాత దొనకొండ ప్రాంతంలోని అనే గ్రామాల్లో ప్రచారించి దొనకొండ బస్టాండ్ సెంటర్లో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కెవి పిచ్చయ్య , కురవాడి రామయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, కోలా కిరణ్ కుమార్, జాను, మోహన్ రావు, కోటేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహించారు



**దొనకొండ నవంబర్ 6 జనసముద్రం :**
మండల కేంద్రంలో నీ విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి ప్రదోషకాలంలో కార్తీకదీపం జ్వాలాతొరణం గుడి ఉత్సవం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మంగళ వాయిద్యాలతో శంకు నాదాలతో హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతొ మారు మ్రోగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఆశ్రమ అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందజేయగ శ్రీ భైరవానంద స్వామి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశారు అల్పాహారం మంచినీరు అందించారు కార్యక్రమంలో ఆశ్రమ శిష్య కోటి సేవలందించారు

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం - ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా ప్రారంభం







**జనసముద్రంన్యూస్:బిక్కవోలు ,నవంబర్:06**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల మిషన్ కార్యక్రమం భాగంగా ఉచిత పశు వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో 65 పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల పరీక్షలు, చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డిప్యూటీ డైరెక్టర్ డా. మక్కెన వెంకటేశ్వరరావు, ఈవో డిఇఎల్‌డిఏ డా. కె. కాంతారావు, అనపర్తి సహాయక సంచాలకులు డా. వై. శ్రీనివాసరావు, పశు వైద్యాధికారులు డా. బి. తిరుమలరావు, డా. కళ్యాణి, డా. ప్రణీత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. శిబిరాన్ని ఇల్లపల్లి గ్రామ కూటమి నాయకులు తణుకు శ్రీధర్ మరియు గ్రామ కూటమి నాయకులు నిర్వహించారు, రైతులు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు.

## విజయ డెయిరీ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య కన్నుమూత



**గన్నవరం: నవంబర్ 6 జన సముద్రం ప్రతినిధి సురేష్**
విజయ డెయిరీ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య (93)కన్నుమూత.. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం గన్నవరం శివారు లోని రుషి వాటిక వృద్ధుల నిలయంలో తుదిశ్వాస విడిచారు. సుదీర్ఘ కాలం విజయ డెయిరీ చైర్మన్ గా సేవలందించిన మండవ, పాడి రైతుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేశారు. ఈయన స్వగ్రామం మొవ్వలో ఈ రోజు సాయంత్రం అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జానకి రామయ్యకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 27 సంవత్సరాలు ఈయన విజయ డెయిరీ చైర్మన్ గా పనిచేశారు.

## గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.06)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల ఆస్తులను కాపాడాలి, అలాగే గురుకుల్ పాఠశాల, కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు గురువారం నాడు 186 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

## పసుపులేటి శ్రీను 3వ వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం కార్యనిర్వాహకులు నరసింహ, వదిన వెంకటలక్ష్మి



**రైల్వే కోడూరు, జనసముద్రం న్యూస్ నవంబర్ 06**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం రెడ్డిపల్లి ఆర్.ఎస్ వాస్తవ్యులు కీర్తిశేషులు పసుపులేటి శ్రీనివాసులు మూడో వర్ధంతి సందర్భంగా వారి అన్న పసుపులేటి నరసింహ వారి వదిన పసుపులేటి వెంకటలక్ష్మి ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లె జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 06/11/2025 ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించినారు ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి ఆనంద నిలయం భగవద్గీత బోధకులు విజయభారతి రెడ్డి, జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య, ఫుడ్ ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్ మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ లోకేష్ బాబు, ఆశ్రమంలోని వృద్ధుల ఆరోగ్య పరిరక్షకులు విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి వారి బృందం ప్రత్యేకంగా పాల్గొని ఎంతోమంది ఆకలి తీర్చారు

## పామిడి లో 9న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం -డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు రఘువీర్..




**జనసముద్రం న్యూస్ నవంబర్ 07 (పామిడి)**
బావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు ఈనెల 09-11-25 ఆదివారం రోజున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితముగా ఆపరేషన్లు చేస్తారు. శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు . ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు, డాక్టర్ నల్లపాటి తిరుపతనాయుడుమరియు రఘువీర్ తెలియజేశారు.

## కోరుకొండ సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా జరిగిన అన్న సమారాధన కార్యక్రమం అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల 1,50,000 రూపాయలు విరాళం




**గోకవరం.జనసముద్రం న్యూస్ నవంబర్ 06:**
కోరుకొండ గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయి బాబా ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈఅన్నసమారాధనకార్యక్రమానికికంబాలశ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం అందజేశారు. కోరుకొండ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేనప్పటికి ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. తొలిత ఆలయంలో స్వామివారి దర్శించుకుని, భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## బసాపురంలో కొనసాగుతున్న జాతీయ సేవా పథకం




**కుందుర్పి, నవంబర్, 6, జనసముద్రం న్యూస్:**
మండల పరిధిలోని బసాపురం గ్రామంలో గురువారం కుందుర్పిలో ఋషి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ పాఠశాలల అరవ రోజు ఈ కార్యక్రమం కొనసాగినది. గ్రామంలో పలు చోట్ల గుంతలు పడి పాదచారులు సంచరించడానికి ఇబ్బందులు పడుతున్నారు. తద్వారా రహదారి పైన పడిన గుంతలకు కొత్త మట్టిని తరలించి గుంతలును పూడ్చి వేసారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో అపరిశ్రభతను తొలిగించి జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ పివో వాలింటరులు , అధ్యాపకులు శుభ్ర పరిచి సేవా భావాన్ని చాటుకున్నారు. ఆసుపత్రి, అంగన్వాడి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారాన్ని శుభ్రపరిచే శ్రమదానాన్ని సేవా భావాన్ని చాటుకున్నారు..
ఈకార్యక్రమం శుక్రవారం ముగిస్తుందని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాలింటరులువిద్యార్థులు, ఆపాఠశాల, ఉపాధ్యాయులు , ఆ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుకొండ బౌద్ధ ఉత్సవానికి ప్రతి గ్రామం నుండి వేలాదిగా తరలి రావాలి. - దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ.




**గోకవరం. జనసముద్రం న్యూస్ నవంబర్ 06 .**
రేపు 8వ తేదీ, శనివారం, జరగనున్న కోరుకొండ - కాపవరం బౌద్ధ వారసత్వ ఉత్సవం కు వివిధ గ్రామాలలో ఉన్న దళితులు దళిత నాయకులు అంబేద్కర్ అభిమానులు తరలిరావాలని మండల దళిత నాయకులు బత్తిన రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం గోకవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజానగరం నియోజకవర్గం కోరుకోండ కాపవరం లో శనివారం జరగనున్న బౌద్ధోత్సవం కి భారత రాజ్యాంగ సృష్టికర్త దళితుల దైవం డా. అంబేద్కర్ గారి ముని మనువడు ఉపాసక డా. రాజారత్న అశోక్ అంబేద్కర్ ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని. స్థానిక ప్రజా ప్రతి నిధులు వస్తున్నారని, అంబేద్కర్ అభిమానులు
ఈ బౌద్ధోత్సవాన్ని విజయవంతం చేసి అంబేద్కర్ వారసులుగా మన ఐక్యతను చాటాలని గోకవరం మండలదళిత నాయకుడు బత్తిన రామకృష్ణ కోరారు. బూరుపూడి గేటు నుండి కోరుకొండ కాపవరంలో బౌద్ధ క్షేత్రాలవరకు భారీ సంఖ్యలో ర్యాలీ అదేవిధంగా 130 మీటర్ల నీలిరంగు జెండాతో స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని, తప్పనిసరిగా ఈ సమావేశానికి దళిత సోదరులు బీసీ సోదరులు అంబెడ్కర్ అభిమానులు పలు సంఘాల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బత్తిన రామకృష్ణ కోరారు.

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం :-మైనంపల్లి హనుమంతరావు సోమాజిగూడ ఎల్లారెడ్డి గూడలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం




**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ కుమార్ యాదవ్ గారి గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడాలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం 282 బూత్ ఇంచార్జ్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ ఏరియా, నల్లపోచమ్మ గుడి ఏరియా, లా కాలేజ్ ఏరియా సంజయ్ గాంధీనగర్ పిజిఆర్ విగ్రహం ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గార్లు పాల్గొని ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల లోనే పేద ప్రజలకు లబ్ధి చెందే విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 రూపాయల వంటింటి గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంపు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నూతనంగా వ్యవహారాలు చేసుకున్న దంపతులకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న ఎంతోమంది పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేసి అలాగే రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తూ ఇందులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పేద ప్రజలకు సొంతిల్లు నిర్మాణం చేయిస్తూ బస్తీలలో సిసి రోడ్లు సిసి మురికి కాలువలు వీధిలైట్లు కమ్యూనిటీ హాల్ అనేక విధాలుగా అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని నవీన్ యాదవ్ గారి చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణతోనే సాధ్యం.

## బీసీ జేఏసీ మౌన, నిరసన, దీక్ష లో మాట్లాడిన బీసీ జేఏసీ నాయకులు..

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ తోనే సాధ్యం.. అవుతుందని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహం పూలమాలలు సమర్పించి అనంతరం, అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష, కార్యక్రమాలను యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.

ఈకార్యక్రమంలోబీసీజేఏసీనాయకులు,మాట్లాడుతూ.

బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీల జీవితాలతో ఆడుకుంటున్నాయని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ చట్టాన్ని తీర్మానం చేసి కేంద్రం వద్దకు పంపడమే కాకుండా రాష్ట్రంలోని ప్రతిపక్షాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీకి ప్రధాన మంత్రి దగ్గరికి తీసుకువెళ్లి 9వ షెడ్యూల్లోకి చేర్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీ జేఏసీ నాయకులు. ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.





ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు, బీసీ జేఏసీ సమన్వయకర్త మెరుగు మధు ఉద్యోగ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాటూరి అశోక్, అతకం లక్ష్మీనారాయణ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటుకల దేవేందర్ , కొంగరి లక్ష్మీనారాయణ నేత,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ,బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహచారి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు పుట్ట రమేష్, సామల భాస్కర్, పూర్ణచందర్ముదిరాజ్,సాయి,భరత్, ఆంజనేయులు, తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మక్క రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

## ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కల కొనుగోలుకు అనుమతి :-చొప్పదండి ఏఎంసీ చైర్మన్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



మక్క రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మరో సానుకూల నిర్ణయం తీసుకుందని చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ తెలిపారు. ఇప్పటివరకు ఎకరానికి 18 క్వింటాళ్ల వరకే మక్కలను కొనుగోలు చేస్తుండగా, ఇప్పుడు ప్రభుత్వం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చిందని ఆయన అన్నారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు పరిమితి పెంచినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 125 కొనుగోలు కేంద్రాల ద్వారా 23,131 టన్నుల మక్కలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.

మక్కల మార్కెట్ ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి రూ.2400 కోట్ల వరకు వ్యయం చేస్తూ రైతులను ఆదుకుంటోందని తెలిపారు. కేంద్రం కొనుగోలు చేయకపోయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల మద్దతుగా నిలబడిందని చైర్మన్ వివరించారు. రైతు చెమట వృథా కాకూడదు అన్న ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇప్పుడు ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేయడం వల్ల రైతులకు నిజమైన ఊరట నందుతుందని చైర్మన్ అన్నారు. మొక్కల కొనుగోలు పరిమితి పెంచడానికి కృషిచేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైట్ ఆగిపోయింది ఇంటి పన్ను లు కట్టించుకోవడానికి రసీదులు ఇవ్వ డానికి ఇబ్బందిగా ఉంది

-ఇదీభద్రాచలం గ్రామ గ్రామపంచాయతీ వారి వ్యవహారం
- ఆమ్యామ్యాలు ఇచ్చే వాళ్లకు మాత్రం ఓకే.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 6**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం గ్రామం ఏజెన్సీ ప్రాంతం కావడంతో, ఉన్న నిబంధనల కారణంగా భద్రాచలంలో1970 నుండి అమ్మకాలుజరిగినఇండ్లు,భూములుకొనుగోళ్ళవ్యవహారం లో రిజిస్ట్రేషన్లు జరగని కారణంగా, అమ్మకాలు, కొనుగోలు, చేసుకునేవారు స్టాంపు పేపర్లపై అగ్రిమెంట్లు వ్రాసుకుని, భద్రాచలం ప్రాంతంలో అమ్మ కాలు, కొనుగోళ్ళు చేసుకోవడం జరుగుతున్నది.

పైన తెలిపిన నిబంధనల కారణంతో నివాస గృహ లైతే అమ్మిన వారి పేరుతో ఉన్న ఇంటి పన్ను లను కొనుగోలు చేసుకున్న వారి పేరుమీద ఇంటి పన్నులు గ్రామపంచాయతీ వారు మార్పు చేయడం జరుగుతోంది. ఈవ్యవహారంలో ఆమ్యామ్యాలు చెల్లించిన వారికి ఇంటి పన్ను మార్పు లు త్వరితగతిన జరుగు తుంటాయి. గ్రామపంచాయతీ వారు కోరిన విధంగా సంబంధిత పేపర్లు సమర్పించినప్పటికీ,ఆమ్యామ్యాలు ఇవ్వని వారికి ఎన్ని సంవత్సరాలు గడచి నా ఇంటి పన్ను మార్పులు జరగవు. 2018లో ఇల్లు కొనుగోలు చేసి అనేకసార్లు ఇంటి పన్ను మా పేరున మార్చమని గ్రామపంచాయతీ వారికి ఎన్ని దరఖాస్తులు పెట్టి నా , పని జరగడం లేదు. దరఖాస్తు దారుడుఈ విషయం గ్రామపంచాయ తీ స్పెషల్ ఆఫీసర్ పి ఓ ఐ టి డి ఏ భద్రాచలం వారి దృష్టికి తీసుకువెళ్లగా తగు చర్యలు తీసుకోవాలని ఈవో గ్రామపంచాయతీ భద్రాచలం వారిని వ్రాత పూర్వకంగా స్పెషల్ ఆఫీసర్ ఆదేశించటం కూడా జరిగింది.

**అయినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమే?**

అనంతరం దరఖాస్తు దారు ఒకటికి నాలుగు సార్లు గ్రామపంచాయతీ

వారిని అడిగితే గ్రామ పంచాయితీకి చెందిన ..సైట్.. పనిచేయడం లేదని ఇంటి పన్ను మార్పు చేసి రసీదు ఇవ్వలేమని తెలియజేస్తున్నారు. ఈ సమాచారం మీడియా సోషల్ మీడియా ద్వారా ఉన్నతాధికారులకు

తెలియజేయడం కూడా జరిగింది.

న్యాయం మాత్రం జరగలేదని దరఖాస్తుదారులు

ఆసంతృప్తి వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.










Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram